ఇంటి ముందు సిగరెట్లు తాగొద్దన్నందుకు దాడి

బండ్లగూడ, ఏప్రిల్ 8: ఇంటి ముం దు సిగరెట్లు తాగొద్దన్నందుకు కొంతమంది యువకులు ఓ కుం టుంబం పై దాడి తీవ్రంగా గాయపర్చిన సంగటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటరమణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌నగర్‌లోని బిస్మిల్లా హోటల్ పక్కన కొంత మంది యువకులు ప్రతిరోజు సిగరెట్లు తాగుతుండగా పక్కనే ఉన్న ఓ కుటుంబ సభ్యులు రంజాన్ మాసం ఉన్నందున ఇక్కడ సిగరెట్లు తాగవద్దని వారికి తెలిపారు. దీంతో ఆగ్రహించిన వారు ఆ కుటుంబ సభ్యులపై దాడి చేసి జుబేర్, సైఫ్‌లను తీవ్రంగా గాయపర్చారు. దీంతో వారు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. సంఘట స్థలానికి చేరుకుని పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

బాకీ అడిగితే కత్తితో దాడి

వెంగళరావునగర్, ఏప్రిల్ 8: బాకీ అడిగిన పండ్ల వ్యాపారిపై ఓ వ్యక్తి కత్తితో దాడికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మహ్మద్ అజ్జర్ కార్మికనగర్ కూడలిలో పండ్ల షాపు నిర్వాహకుడు. నవీద్ అనేవ్యక్తి రూ. 180 పండ్లను తీసుకున్నాడు. నవీద్‌ను బాకీతీర్చమని అడిగాడు. త ర్వాత చెల్లిస్తానని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. నవీద్ కోపం పట్టలేక అరటి పండ్లు కోసే కత్తి తీసుకుని అజ్జర్‌పై దాడిచేసి గాయపర్చగా బాధితుడ్ని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడు అదృశ్యం

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8: బాలు డు అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మదన్‌పల్లికి చెందిన వారణాసి మానిల గోవర్ధన్ దంపతులమధ్య గొడవ జరిగిం ది. దీంతో మానిల శంషాబాద్‌కు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూడగా కొడుకు వికాస్(12) కనిపించలేదు. దీం తో భర్తను అడగగా ఇంట్లోనే నిద్రపోయామని, సాయంత్రం వికాస్ కనిపించలేదని చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నారు.

పార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ శశాంక

బండ్లగూడ, ఏప్రిల్ 8: ఎన్నికల సరళిని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం నుంచి ప్రారంభిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 10 నుంచి చేవెళ్ల నియోజకవర్గ రిటర్నింగ్ కార్యాలయంగా తహసీల్దార్ ఆఫీస్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

శంషాబాద్ రూరల్: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీవో స్వర్ణలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు సూచించారు. సోమవారం శంషాబాద్ పట్టణంలోని మహిళ మండలి భవనంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘాలు, నగరదీపికలు, పారిశుధ్య కార్మికులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో, కమిషనర్.. మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు లేనివారు కొత్తగా నమోదు చేసుకోవాలన్నారు. అందరం కలిసి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషన్ శరత్ చంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీయర్ అనిల్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఇఫ్తార్ విందుకు హాజరైన స్పీకర్ ప్రసాద్‌కుమార్, తదితరులు

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 8: బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కళాశాలలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు మధుయాష్కి గౌడ్, కేవీపీ రాంచందర్‌రావు, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఎర్రగడ్డ: బోరబండ డివిజన్ ఎస్సార్టీనగర్‌లో సోమవారం మైనార్టీ నాయకుడు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో పాటు పలువురు విందుకు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులో పలువురు మైనార్టీ నాయకులు, డివిజన్ బీఆర్ఎస్ నేతలు, ఖదీర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడలో కాంగ్రెస్ నాయకుడు వి.నవీన్‌యాదవ్ నిర్వహించిన దావత్-ఇ-ఇఫ్తార్ విందులో రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మధుబన్‌కాలనీలో మైనార్టీ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడడు అతాహుల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందూ, ముస్లిం సోదరులు కలిసికట్టుగా ఉంటూ ఒకరి పండుగలను ఒకరు గౌరవించుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండుగలను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ మాజీ అధ్యక్షుడు సనహుల్లా, బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, డాక్టర్ అన్వర్, అలిపాషా, పాషా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకుడు నవీన్‌యాదవ్

ప్రెస్‌క్లబ్‌కు అద్భుత భవనం: మంత్రి 'కోమటిరెడ్డి'

ఖైరతాబాద్, ఏప్రిల్ 8: ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ భవనాన్ని అన్ని హంగులతో అద్భుతంగా నిర్మించి ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మతపెద్ద సయ్యద్‌షా నేతృత్వంలో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నూతన భవన నిర్మాణం అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, జీ+4 భవన నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ మంజూరు చేస్తామన్నారు. అలాగే ప్రెస్‌క్లబ్ మహిళల కోసం నిర్మిస్తున్న ప్రత్యేక భవనానికి తన స్వచ్ఛంద సంస్థ ప్రతీక్ ఫౌండేషన్ తరపున రూ.5లక్షలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.వేణుగోపాలనాయుడు, రవికాంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు వనజ, కోశాధికారి ఎ.రాజేశ్, సహాయ కార్యదర్శి చిల్కూరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు వి.బాపురావు, టి.శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు యూసుఫ్‌బాబా, ఆజంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలి

మండల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జయమ్మ

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8: తాగునీటి సమస్యరాకుండా చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ఎంపీపీ జయమ్మ అధికారులకు సూచించారు. సోమవారం శంషాబాద్ మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్యరాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో మున్ని, వైస్ ఎంపీపీ నీలంనాయక్, ఎంపీవో ఉష, పంచాయతీరాజ్ డీఈ సంజీవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ, ఎంపీటీసీలు యాదయ్యగౌడ్, గడ్డమీది యాదగిరి, తొంట గౌతమి, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

విద్యార్థిపై దాడి.. ఫోన్ లాక్కొని పరార్

వెంగళరావునగర్, ఏప్రిల్ 8: విద్యార్థిపై దాడిచేసిన ఇద్దరు దొంగలు ఫోన్ లాక్కొని పరారైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏపీ పల్నాడు జిల్లా ఎమ్మాజిగూడెంకు చెందిన విద్యార్థి వేముల శ్రీనివాసరావు ఈనెల 7 విజయవాడ నుంచి అర్ధరాత్రి 1.30కు ఎస్ఆర్‌నగర్ మెట్రోస్టేషన్ వద్ద బస్సు దిగాడు. హాస్టల్‌కు వెళ్లేందుకు చూస్తున్న సమయంలో బైక్‌పై ఇద్దరు వచ్చి ఆగారు. డబ్బు ఇవ్వాలని జేబులు అన్నీ చూశారు. లేకపోవడంతో అతన్ని కొట్టి సెల్ గుంజుకొని ఉడాయించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'కిన్నెర గ్రాండ్' చికెన్‌లో పురుగులు 10వేలు ఫైన్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8: శంషాబాద్ పట్టణంలోని కిన్నెర గ్రాండ్ హోటల్ చికెన్‌లో పురుగులు రావడంతో ఓ కస్టమర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీలు చేయగా భోజనశాల అపరిశుభ్రంగా మారిందని శానిటేషన్ అధికారి లక్ష్మయ్య తెలిపారు. శంషాబాద్ పట్టణానికి చెందిన కొంత మంది వినియోగదారులు హోటల్‌లో చికెన్ 65 పార్సల్ తీసుకుపోయారు. ఇంటికివెళ్లి చూడగా జిల్లపురుగు ఉంది. గమనించిన కస్టమర్ హోటల్‌కు వచ్చి చూపగా యాజమాన్యం సిబ్బందితో దాడికి యత్నించారు. దీంతో కస్టమర్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన అధికారులు తనిఖీలు చేయగా అపరిశుభ్రత నెలకొని ఉంది. దీంతో యాజమాన్యానికి 10వేల ఫైన్ వేసిన్నట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే సీజ్ చేయిస్తామని అధికారి లక్ష్మయ్య తెలిపారు.

ప్రజాసేవ చేయడంలోనే సంతృప్తి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8: ప్రజలకు సేవ చేయడంలో నిజమైన సంతృప్తి ఉంటుందని శంషాబాద్‌కు చెందిన సిద్ధురెడ్డి తెలిపారు. సోమవారం శంషాబాద్ పట్టణంలో ఆర్టీసీ బస్‌స్టాడ్ సమీపంలో ప్రజలకు ఉచితంగా తాగునీరు, మజ్జిగ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేండ్లుగా వేసవిలో మజ్జిగ, తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు వేలమంది దాహార్తి తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు ఉన్నదాంట్లో పేదలకు సహాయం చేయడం కోసం తన తల్లి ఆశీర్వాదంతో ముందుకు వచ్చిన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మణికొండలో అన్నదానం..

మణికొండ: అన్నిదానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓలం యాదగిరి అన్నారు. అమావాస్య సందర్భంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణికొండలో అన్నదానం చేశారు.

కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఖైరతాబాద్, ఏప్రిల్ 8: పలు కార్పొరేట్ కళాశాలు ఎంసెట్ క్లాస్‌ల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో కూడా గంటల తరబడి క్లాసులు నిర్వహిస్తూ.. విద్యార్థులను మానసికంగా హింసిస్తున్నాయని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆరోపించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి దండుకుంటున్న 60 శాతానికి పైగా వసూలు చేసిన ఫీజును రీఫండ్ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్ల నిర్వహించాలని అన్నారు. వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు శ్రీనాథ్, పృథ్వీ, కళ్యాణి పాల్గొన్నారు.

నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు: జలమండలి జీఎం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 8: వేసవిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని జలమండలి డివిజన్-6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ తెలిపారు. సోమవారం యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలోని జూబ్లీహిల్స్ సెక్షన్‌లో పర్యటించి నీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భం గా జీఎం హరిశంకర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ సెక్షన్‌లో ఇప్పటికే 20 ట్యాంకర్లు ఉండగా అదనంగా మరో 10 ట్యాంకర్లను పెంచినట్లు తెలిపారు. కాలనీలు, బస్తీల్లో తాగునీటి సమస్యలు రాకుండా అవసరమైన చోట ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ సెక్షన్ మేనేజర్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై పర్యవేక్షణ

చెత్త వేరుచేసే కేంద్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు

మణికొండ, ఏప్రిల్ 8: పరిసరాల పరిశుభ్రతతో పాటు సేకరించిన చెత్తను తిరిగి రిసైకిలింగ్ చేసేందుకు చేపడుతున్న విధానం అద్భుతంగా ఉందని స్వచ్ఛ భారత్ మిషన్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ ఏపీడీ ప్రత్యేక కమిషనర్ బి.షఫీవుల్లా అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధి వట్టినాగులపల్లిలో ఏర్పాటు చేసిన చెత్త సెగ్రిగేషన్ కేంద్రాన్ని ఆయన సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టిన తర్వాత చెత్తను ఏవిధంగా ప్రసెసింగ్, సెగ్రిగేషన్ చేస్తారనే అంశాలను కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ సూపర్‌వైజర్ లచ్చిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే లక్ష్యంగా సాగుతాం

హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రచ్చ సుభద్రారెడ్డి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 8: సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ఆరాచకాలను అరికట్టి సమసమాజ స్థాపననే తమ పార్టీ లక్ష్యమని సోషలిస్ట్ పార్టీ(ఇండియా) రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి అన్నారు. సోమవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నామని చెప్పారు. కులనిర్మూలనతో పాటు యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ మహిళా విభాగం కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ సుమిత్రారాయ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవీ రమణ, ఉపాధ్యక్షురాలు డి.లీలాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఉసురు తీసిన జగన్ ప్రభుత్వం

- నాలుగు శాతం ఫిట్‌మెంట్‌లో కోత విధించారు

- ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరాజు

ఖైరతాబాద్, ఏప్రిల్ 8: ఏపీ సీఎం జగన్ ప్రభుత్వం పెన్షనర్ల ఉసురు తీసుకుంటుందని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు నలిని మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఆర్థిక లోటును లెక్క చేయకుండా 43 శాతం ఫిట్‌మెంట్‌తో 10వ పీఆర్‌సీ ఇచ్చారన్నారు. 2019లో జగన్ సీఎం అయిన తర్వాత పింఛన్‌దారులకు 1వ తేదీన పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రతి నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఎదురుచూడాల్సి వచ్చిందన్నారు. ఫిట్‌మెంట్‌లో సైతం 4 శాతం కోత విధించారని, ఇది దేశ చరిత్రలో ఎక్కడా జరుగలేదన్నారు. ఈ ఎన్నికల్లో పెన్షనర్లందరూ తిరిగి చంద్రబాబుకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తమ వేతనాలు 1న చెల్లించాలని, 3 శాతం అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్‌పై పూర్తిగా నగదు రహిత వైద్య సేవలందించాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, 11వ పీఆర్‌సీలో లోపాలను సరిచేయాలని, 12వ పీఆర్‌సీని అమలు చేయాలని కోరారు. అసోసియేషన్ సెక్రటరీ జనరల్ డి.సుధాకర్, మాజీ అధ్యక్షుడు పి.గురవయ్య, ఏపీ ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన మ్యాన్‌హోల్స్.. క్యాచ్‌పిట్ల నిర్మాణం

కొత్తగా నిర్మిస్తున్న మ్యాన్‌హోల్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 8: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వరదముంపు సమస్యలు రాకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వర్షాలకు ముందు జాగ్రత్త చర్యగా వరద కాలువల పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. చెత్త, వ్యర్థాలు డ్రైన్లలో చేరకుండా పగిలిపోయిన క్యాచ్‌పిట్లకు మరమ్మతులు చేపట్టి కొత్త మ్యాన్‌హోల్స్ నిర్మిస్తున్నారు. వరద ప్రవాహం రోడ్లపై నిల్వకుండా మ్యాన్‌హోల్స్‌పై కొత్త మూతలు ఏర్పాటు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ ఈఈ రాజ్‌కుమార్ నేతృత్వంలో డిప్యూటీ ఈఈలు శ్రీరాములు, రామచంద్రరాజు, ఏఈలు అవినాశ్, భరత్, న్యాక్ ఏఈ వెంకటేశ్‌తో కలిసి పనులు చేపడుతున్నారు.

విజయ సాధనలో నెట్‌వర్కింగ్ పాత్ర కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధి

ప్రతి విజయాన్ని సాధించడంలో నెట్ వర్కింగ్ పాత్ర కీలకమని ఇంటర్నేషనల్ చాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్ అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని అబిడ్స్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఆదాయ పన్ను శాఖ కమిషనర్ బాలకృష్ణ, ఇంటర్నేషనల్ చాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు. కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ నిబంధనలకు కట్టుబడి వ్యాపారాలను నిర్వహిస్తే సమాజంలో సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గీసులాల్ జైన్, సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్, వేణుగోపాల్ సామల, పర్వతారోహకురాలు జాహ్నవి పాల్గొన్నారు. - అబిడ్స్, ఏప్రిల్ 8

డిక్కీ అక్రమాలపై విచారణ జరిపించాలి

ఖైరతాబాద్, ఏప్రిల్ 8: దళిత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఆవిర్భవించిన డిక్కీ సంస్థ సభ్యుల అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జేఏసీఎస్‌జే కన్వీనర్ డాక్టర్ సుహార్ లత ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో